శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## నగరంలో వ్యక్తి దారుణ హత్య



**నెల్లూరు క్రైం, ఆగస్టు 26, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని రామలింగాపురం అండర్ బ్రిడ్జి సమీపంలో సోమవారం తెల్లవారుజామున ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. స్థానికులతో పాటు పోలీసులు తెలిపిన సమాచారం మేరకు స్థానిక రామలింగాపురంకు చెందిన కత్తి రవి (32) అనే వ్యక్తి పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ఇటీవలే జైలు నుండి విడుదలయ్యాడు. అయితే ఇదే ప్రాంతానికి చెందిన కొద్ది మందితో ఇతనికి వైరుధ్యమ్ ఉంది. ఒకరి పై ఒకరుపై చేయి సాధించేందుకు గొడవలకు దిగుతుండేవారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారు జామున రామలింగాపురం అండర్ బ్రిడ్జి సమీపంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రవి పై కత్తులతో విచక్షణ రహితంగా దాడికి దిగారు. తీవ్ర గాయాలు పాలైన అక్కడికక్కడే మరణించాడు. సంఘటనపై సమాచారం అందుకున్న బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ సిఐ సాంబశివరావు సంఘటన స్థలాన్ని చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## ఏపీ హియరింగ్ హ్యాండి క్యాప్ట్ నెల్లూరు జిల్లా శాఖా అసోసియేషన్ నేటికి 8 సంవత్సరాలు పూర్తి



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 26, ప్రభాతవార్త** ఐఆర్‌సిఎస్ బ్లడ్ బ్యాంకు నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండి క్యాప్ట్ నెల్లూరు జిల్లా శాఖ అసోసియేషన్ ప్రారంభించి ఈ నాటికి 8 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వి. కుమార్ ఆధ్వర్యంలో వేడుక ఏర్పాటు చేసుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు కుమార్ మాట్లాడుతూ బధిరులకు సంబంధించిన ఉద్యోగ పరమైన సమస్యలను జిల్లా, రాష్ట్ర ఏపీఎన్‌జీజీఓఎస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరించుకొంటున్నామని ఈ సందర్భంగా తెలిపార. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు వి. వెంకటారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ. కన్న, సంయుక్త కార్యదర్శి గోపిచంద్, బధిరుల ఉద్యోగుల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ మస్తానయ్య, టివీ గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## బీద లక్ష్మానందకు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జాతీయ సేవా పురస్కారం



**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త** కావలి డివిజన్‌లో విశేష సేవలందిస్తున్న ప్రముఖ రక్తదాన చైతన్యకర్త, లైఫ్స్ బ్లడ్ వరల్డ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కావలి శాఖ సర్వ్ కన్వీనర్ బీద లక్ష్మానందకు విజయవాడకు చెందిన మథర్ సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం జాతీయ సేవా పురస్కారాన్ని అందజేసి సత్కరించారు. రెండవ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం అక్కినేని నాగేశ్వరరావు కళా కేంద్రంలో జాతీయ సేవా పురస్కారం సంస్థ అధ్యక్షులు మల్లాది ప్రసాదరావు చేతుల మీదుగా అందజేశారు. పురస్కార గ్రహీత లక్ష్మానంద మాట్లాడుతూ ఈ రోజు నేను అందుకున్న జాతీయ సేవా పురస్కారం నాకు తోడ్పాటునందించిన ప్రతి ఒక్క సేవా బృందంలోని సభ్యునికి, రెడ్‌క్రాస్ సభ్యులకు చెందుతుందని తెలిపారు. ఈ పురస్కారం వల్ల మరింత బాధ్యతలు పెరుగుతాయన్నారు. విజయవాడ మథర్ సర్వీసెస్ సొసైటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## మైనింగ్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**నెల్లూరు క్రైం, ఆగస్టు 26, ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా మైనింగ్ కార్యాలయాల్లో కొనసాగుతున్న సోదాల్లో భాగంగా నెల్లూరు మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల్లో పాల్గొన్న అధికారులు గత ప్రభుత్వ హయాంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో జరిగిన అక్రమ మైనింగ్ గురించి ఆరా తీసారు. మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో పలు దస్త్రాలను పరిశీలించారు. గత రెండు రోజులుగా ఈ సోదాలు జరుగుతున్నప్పటికీ పూర్తి స్థాయిలో సోమవారం ఏసీబీ అధికారులు రికార్డులు తీసుకున్నట్లు సమాచారం, ముఖ్యంగా గూడూరు, సర్వేపల్లి నియోజకవర్గాల పరిధిలో జరిగిన సిలికా, క్వార్ట్జ్ లోహాల గురించే ఎక్కు వగా దృష్టి సారించినట్లు తెలిసింది. ఈ సోదాల పై ఇటు మైనింగ్ శాఖ కానీ, అటు ఏసీబీ అధికారులు కానీ ఎటువంటి వివరాలు వెల్లడించకపోవడం గమనార్హం, ఈ దాడుల్లో ఏసీబీ డిఎస్పి శిరీష, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వేడుకగా కృష్ణాష్టమి వేడుకలు



**బుచ్చి ఆగష్టు 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని గిరిజాహాల్ ప్రాంగణంలో త్రైత సిద్ధాంతము వారి ఆధ్వర్యంలో వేడుకగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. సద్గురు శ్రీశ్రీశ్రీ ప్రబోధనంద యోగీశ్వరులు ఆశీస్సులతో మొదటి రోజు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా స్వామి వారికి ఏర్పాటు చేసిన మండపంలో స్వామి వారిని ఉంచారు .ఉదయం స్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు గీతాపారాయణం, శృంగారహారతీ తో,చిన్నపిల్లలకు గోపికలు కృష్ణుని వేషదారణలో ఆకట్టుకున్నాయి. కార్యక్రమం అనంతరం చిన్నపిల్లలతో ఏర్పాటు చేసిన కోలాటం అకట్టుకుంది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యనిర్వాహకులుగా ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక వారు వ్యవహారించారు.

## కలిగిరి సిఐని కలిసిన టిడిపి నాయకులు



**వింజమూరు, ఆగస్ట్26ప్రభాతవార్త:** వింజమూరు తెలుగుదేశం నేతలు సోమవారం వింజమూరు పోలీస్‌స్టేషన్‌లో కలిగిరి సిఐ వెంకటరమణ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కలిగిరి సర్కిల్ పరిధిలో లా అండ్ ఆర్డర్‌ను ఖచ్చితంగా నిర్వహించి పేదలకు న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మండల మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, నాయకులు కొండపల్లి వెంకటేశ్వర్లు, మంచాల శ్రీనివాసులునాయుడు, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల జలాశయానికి 14వేల క్యూసెక్కుల వరదనీరు



**అనంతసాగరం, ఆగస్ట్26ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి సోమవారం సాయంత్రానికి 14.905క్యూసెక్కుల వంతున నీరు వచ్చి చేరుతోంది. దీంతో 32.55 టిఎంసిలకు నీటి మట్టం చేరుకుంది. జలాశయం నుంచి దిగువకు ఎన్ఎఫ్‌సి కెనాల్‌కు 5క్యూసెక్కులు, పెన్నా డెల్టాకు 550క్యూసెక్కులు , కండలేరు వరద కాలువకు 2వేల క్యూసెక్కుల వంతున దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయం లో 92.281 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# తప్పు లెక్కలు చూపించే వారిపై కఠిన చర్యలు

## సిజిఎస్‌టి కమిషనర్ ఆనంద్ కుమార్



నెల్లూరు క్రైం, ఆగస్టు 26, ప్రభాతవార్తప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుల విషయంలో తప్పు లెక్కలు చూపించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిజిఎస్‌టిఏపీ వింగ్ కమిషనర్ పి. ఆనంద్ కుమార్ స్పష్టం చేశారు. నెల్లూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ సెంట్రల్ టాక్స్ ఆడిట్ సర్కిల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కమిషనర్ ఛాంబర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు దుకాణాల్లో కొన్న ప్రతి ఒక్క వస్తువుకి తప్పకుండా బిల్లును తీసుకోవాలన్నారు. పన్నుల మీద పన్ను కట్టకుండా సులభతరంగా దేశవ్యాప్తంగా ఒకే పన్ను చెల్లించే విధానమే జిఎస్టి పన్ను విధానం అని వివరించారు. దేశంలో మౌలిక సదుపాయాలు, పేదల ఆర్థిక పరిపుష్టి కల్పనలో జిఎస్టి పన్ను కీలక పాత్ర వహిస్తోందని తెలిపారు. ప్రపంచంలో మూడు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను నిలపడంలో జిఎస్టి పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పన్నులు చెల్లించని వారిపై, తప్పు లేక్కలు చూపే సంస్థలపై ఆడిటింగ్ నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఆరు నెలలుగా ఈ అంబులెన్స్ నిరుపయోగం



### ఆరు నెలలుగా ఈ అంబులెన్స్ నిరుపయోగం

**కోవూరు , ఆగస్టు 26 ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పశు సంరక్షణకు గానూ గత సంవత్సరం కోట్లాది రూపాయలు వ్యయం చేసి సంచార పశు ఆరోగ్య సేవలు పాడి పశువులకు అందించేందుకు గానూ అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో రెంగు అంబు లెన్స్‌లను ఈ పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వాలు ఏర్పాటు చేశారు. ప్రతి అంబులెన్స్‌లో ఒక డ్రైవర్, ఒక డాక్టర్, ఒక కాంపొండర్‌ను వీటి కోసం ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో పాటు ప్రతి నెల సుమారు రూ. 40 వేలు విలువ చేసే పశువులకు సంబంధించిన మందులు కూఆ అందజేసేలా ప్రణాళికలు రూపొందించారు. నెలకు సుమారు లక్ష రూపాయలకు పైగా విలువ చేసే మందులు, జీతాలు, డీజిల్ కోసం ప్రభుత్వం ఖర్చు పెడుతోంది. అంతవరకు భాగానే ఉన్నా జిల్లాలోని ప్రధానంగా డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజ కవర్గంలో పాడి పశువుల అభివృద్ధి మిగతా నియోజకవర్గాల కంటే అధికంగా ఉన్నాయి. అయితే ఈ పశువుల ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం ఏర్పాటు చేసిన అంబులెన్స్‌లు వారికి ఏ మాత్రం ఉపయోగపడు తున్న దాఖలాలు లేవు. కోవూరు నియోజకవర్గానికి సంబంధించిన ఇందుకూరుపేట, కోవూరు మండలాల్లోని పశువైద్యశాలల్లో పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణ కొరకు రెండు అంబులెన్స్‌లను ఏర్పాటు చేశారు. ఈ రెండు మండలాల్లో ఏ ప్రాంతంలో నైనా పాడి పశువులకు అనారోగ్యం సోకితే 1962 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇస్తే వెంటనే ఈ అంబులెన్స్ ఆ ఫోన్ చేసిన ప్రాంతానికి చేరుకుని తగు వైద్యసేవలు అందిస్తుంది. ఒకవేళ అక్కడ వీలు కాకపోతే ఆ పశువును అంబులెన్స్ ద్వారా పశు వైద్యశాలకు తీసుకువచ్చి ఇక్కడ సీనియర్ పశువైద్యుల ఆధ్వర్యంలో చికిత్సలు చేసే పరిస్థితి ఉంది. అంతవరకు బాగానే ఉన్నా నియోజకవర్గంలోని ఈ రెండు మండలాల్లో గతంలో కూడా ఈ అంబులెన్స్‌కు డ్రైవర్ లేకపోవడంతో ఈ వాహనాలు నెలల పాటు నిరుపయోగంగా పడి ఉన్నాయి. ప్రస్తుతం ఇందుకూరుపేట అంబులెన్స్‌కు డ్రైవర్ ఉన్నాడు. కోవూరులోని అంబులెన్స్‌కు గత నెలలుగా డ్రైవర్ లేకపోవడంతో ఈ ప్రాంత పశువులకు అంబులెన్స్ సేవలు అందని ద్రాక్షలా మారిపోయాయి.

**- మందులు పక్కదారిలో..** ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఆశించిన మేర లేకపోవడంతో ప్రతి అంబులెన్స్‌కు ప్రతి నెలా సుమారు రూ. 40 వేలు విలువ చేసే మందులను అందిస్తున్నారు. అయితే గత నెలలుగా అంబులెన్స్ సేవలు లేకపోవంతో వచ్చిన ఈ విలువైన మందులు పక్కదారిన పడ్డాయా.. లేక ఎక్కడ ఉన్నాయి అనే విషయమై ఈ ప్రాంత రైతులు డోలాయమానంలో పడి ఉన్నారు. కోవూరు అంబులెన్స్‌లో గత నెలలుగా డ్రైవర్ లేకపోవడంతో ఉన్న డాక్టర్‌కు కాంపొండర్‌కు నెలకు 52వేలకు పైగా జీతాల రూపంలోనే చెల్లిస్తున్నారు. ముఖ్యంగా ఈ అంబులెన్స్‌పై పశువైద్యశాఖకు సంబంధించిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఆశించిన మేర లేకపోవడంతో గతంలో కూడా కోవూరు అంబులెన్స్‌కు సంబంధించిన మందులు కావాలి, తదితర ప్రాంతాల్లో అమ్ముకున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. అసలు ఏ నాడు కూడా ఈ అంబులెన్స్‌పై పశు సంవర్ధక శాఖ ఆసించిన మేర తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. ప్రతి నెల వస్తున్న ఈ విలువైన మందులు పాడి రైతులకు ఇస్తున్నారా.. లేక అమ్ముకుంటున్నా అనే ప్రశ్నలు పాడి రైతులుల్లో వినవస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులు ఈ పశు అంబులెన్స్‌నూ పూర్తి స్థాయిలో అనరేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది. గత నెలలుగా కోవూరు అంబులెన్స్‌కు డ్రైవర్ లేని విషయమై సంబంధిత అంబులెన్స్ ఏజెన్సీ ఇన్‌ఛార్జిని ప్రభావతవార్త వివరణ కోరగా.. ఎన్నిసార్లు డ్రైవర్ ఇంటర్వ్యూలు నిర్వహించినా ఎవరూ హాజరు కాలేదని చెప్పడం గమనార్హం. ఈ నెలల పాటు మందులు ఏమయ్యాయని అడడగా.. పంపుతున్నామని ఒక సారి, ఇందుకూరుపేట మండలానికి పంపుతున్నామని మరోసారి చెప్పడం కొసమెరుపు.

# అంతర్జాతీయ పొగాకు మార్కెట్‌లో ఎక్కువ కానున్న పొగాకు దిగుబడులు



## పొగాకు బోర్డు సెక్రటరీ వేణుగోపాల్

**మర్రిపాడు, ఆగస్ట్26ప్రభాతవార్త:** అంతర్జాతీయ పొగాకు మార్కెట్‌లో రానున్న రోజుల్లో పొగాకు దిగుబ డులు అధికమయ్యే సూచనలు కన్పిస్తున్నాయని భారత పొగాకు బోర్డు ఇన్‌చార్జ్ సెక్రటరీ డి.వేణుగోపాల్ పేర్కొన్నారు. నెల్లూరుజిల్లా డిసిపల్లి పొగాకు వేలంకేంద్రంలో ఆయన ఒంగోలు రీజనల్ మేనేజర్ ఎం.లక్ష్మణరావుతో కలసి సోమవారం సందర్శించారు. అనంతరం పొగాకు వేలం ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో పొగాకు పండించే బ్రెజిల్, జింబాబ్వే వంటి దేశాల్లో ఈసారి పొగాకు సాగు గణనీయంగా పెరుగుతుందని , దీని మూలంగా పొగాకు దిగుబడి భారీ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో అంతర్జాతీయ పొగాకు మార్కెట్‌లో పొగాకుకు డిమాండ్ తగ్గి ధరలు భారీ గా తగ్గే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర పొగాకు రైతాంగం ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని భారత పొగాకుబోర్డు అనుమతి ఇచ్చిన విస్తీర్ణం మేరకే పొగాకు సాగుచేయాలని రైతులకు సూచించారు. డిసిపల్లి పొగాకు వేలం కేంద్ర పరిధిలో ఈసీజన్‌లో 6.3మిలియన్ కిలోలకు పొగాకు బోర్డు అనుమతించగా రైతులు 10మిలియన్ల వరకు పొగాకు పండించారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని వేలం కేంద్రాల పరిధిలో పొగాకు సాగు ఎక్కు వైందన్నారు. పొగాకు బ్యారన్లు , పొలం కౌలు అధిక ధరకు తీసుకొని పొగాకు సాగుచేయడం వలన రైతులు ఆశించిన ధరలు పొందలేరని వేణుగోపాల్ తెలిపారు. దీని వలన రైతులు పెట్టిన పెట్టుబడులు రాక నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. 2024-25 పంటకాలానికి భారత పొగాకుబోర్డు అనుమతించిన మేరకు ఈప్రాంత రైతులకు ఒక్కో బ్యారన్‌కు 3.3 హెక్టార్లు, 4275కిలోల పొగాకును మంచి నాణ్యతతో పండించాలని ఆయన రైతులను కోరారు. పొగాకు బోర్డు పొగాకు రైతుల సంక్షేమానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎటువంటి అపరాధరుసుము లేకుండా రైతులు అధిక పొగాకును పండించినప్పటికీ వేలం ప్రక్రియలో అమ్ముకోవడానికి అనుమతించారన్నారు. ఈకార్యక్రమంలో డిసిపల్లి పొగాకు వేలం కేంద్ర నిర్వహణాధికారి జి.రాజశేఖర్, పొగాకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నూనె ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**నెల్లూరు, ఆగస్టు26 ప్రభాతవార్త-విద్య** జనసేన పార్టీ కోర్‌కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని స్థానిక ఆమణి గార్డెన్స్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భారీ మండపాన్ని ఏర్పాటుచేసి అందులో శ్రీకృష్ణుని ప్రతిష్ఠించారు. మిరుమిట్లు గొలిపే విద్యుత్‌దీప కాంతుల్లో శ్రీకృష్ణుని దర్శించి పురవాసులు తరించారు. ఈ సందర్భంగా నూనె మల్లిఖార్జునయాదవ్ మాట్లాడుతు శ్రీకృష్ణుడు బోదించిన సారంశం ప్రతి ఒక్కరూ పాటించినప్పుడే సమాజం సుభిక్షంగా ఉం టుందన్నారు. హిందూ సనాతన ధర్మాన్ని పాటించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ఆయన పుర వాసులకు , బందుమిత్రులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నాయకులు గుడి హరిరెడ్డి, గుర్రంకిషోర్‌బాబు, ప్రసాద్, ఏటూరి రవి కుమార్,మార్కెట్ సురేష్, నాగర్నతం, భవాని నాయుడు, కవిత, మురళీరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# తాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో నిరసన



**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త** రెండు నెలల నుండి తాగునీరు సరఫరా లేకపోవడంతో చెడిపోయిన బోరు వద్ద మహిళలు ఖాళీ బిందెలతో సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కావలి సిపియం పార్టీ ఆధ్వర్యంలో కావలి పట్టణ 36వ వార్డు చెరువుకట్ట గిరిజన సంఘంలో చెడిపోయిన బోరు వద్ద మహిళలు ఖాళీ బిందెలు పెట్టి నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. చెరువు కట్ట గిరిజన సంఘంలో వంద కుటుంబాలకు పైబడి నిరుపేదలు నివసిస్తున్నారన్నారు. ఎక్కువ మంది ఈ బోరు నుండి వచ్చే మంచినీటిని తీసుకొని కాలం గడుపుతున్నారన్నారు. ఈ బోరు చెడిపోయి రెండు నెలలు కావస్తున్నా సంబంధిత మున్సిపల్ అధికారులు మరమ్మతులు చేసి నీటి సరఫరా చేయకపోవడం చాలా విచారకరమన్నారు. ఇక్కడ నివసించే వారంతా నిత్యం కూలి పనులు చేసుకునే వారని తెలిపారు. రెండు నెలలుగా తాగునీటి కోసం తల్లడిల్లిపోతుంటే పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పేదలు నివసించే ప్రాంతాలలో అధికారులు సమస్యలు పరిష్కరించ లేదనడానికి ఈ సమస్యే ఓ పెద్ద ఉదాహరణ అన్నారు.

ఇలాంటివి చాలా వున్నాయన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే జోక్యం చేసుకొని చెడిపోయిన బోరుకు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ పేదల కాలనీలో కొత్త బోర్లు వేసి నీటి కొరత లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు బి.కృష్ణయ్య, మేడా వెంకటేశ్వర్లు, స్థానికులు మాలకొండస్వామి, తిరివీధుల ప్రసాద్, అరుణ, కోటేశ్వరి, రమణమ్మతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**ముత్తుకూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త :** అదాని కృష్ణపట్నం పోర్టు అడ్మిన్ భవనంలో సోమవారం సాయంత్రం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా పోర్టు సిఈవో జిజె రావు కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోర్టు పరిపాలన భవనంలోని ఉద్యోగులందరూ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. పోర్టు కార్మికుల ఉద్యోగుల



ందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ల జీవించాలంటూ సిఈఓ కోరారు. కృష్ణాష్టమి ప్రత్యేక పూజలు అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, ఫైనాన్సర్ గుడివాడ శ్రీకాంత్, మృత్యుంజయ రామ్ రమేష్ బాబు, వెంకటేష్; భాస్కరన్, పుచ్చలపల్లి శ్రీనివాసులు, రాజేష్ యాదవ్, పోర్టులోని వివిధ విభాగాలు హెచ్ఒడిలు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల దాహార్తిని తీర్చిన యన్ఆర్ఐ ఒట్టూరు సుధాకర్ దంపతులు

**కావలి రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** కావలి సమీపం ముసునూరులోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో కొన్ని రోజులుగా రెండు మోటార్లు పనిచేయక మంచినీటికోసం, వంటకు, పిల్లలు స్నానాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంయుక్త సేవాసంస్థ గంగపట్నం సురేంద్ర అభ్యర్థన మేరకు ఒట్టూరు సుచిర్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు ఒట్టూరు



సుధాకర్, చిత్రకల్పన దంపతులు పాఠశాలకు ముప్పైవేల రూపాయలు విలువచేసే నూతన మోటార్‌ను అందచేశారు. ఈ మోటార్‌ను దాత చిత్రకల్పన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సుజాత మాట్లాడారు. గత కొన్నిరోజులుగా మోటారు పనిచేయక ఎన్నో ఇబ్బందులు పడుతూ వాటర్‌ట్యాంకు ద్వారా నీళ్లు తెచ్చుకోవడం జరిగిందన్నారు. సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర సహకారంతో దాత చిత్రకల్పన చేతులమీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ పాఠశాలలో దాదాపు 250 మంది గిరిజన బాలికలు చదువుకుంటున్నారని వీరి పరిస్థితిని అర్థం చేసుకుని నీటి సౌకర్యం ఏర్పాటు చేయడం పాఠశాల తరఫున, విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాతలు విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అతిథులకు, దాతలకు సంయుక్త సేవాసంస్థ తరఫున, పాఠశాల తరఫున సన్మానం చేసి జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కలిగిరి ఎయస్ఐ ఒట్టూరు శ్రీనివాసులు, నీరజ దంపతులు, దాత ఒట్టూరు చిత్రకల్పన, ఆత్మకూరు కల్లయ్య, గంగపట్నం సురేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి మృతి

**సైదాపురం, ఆగష్టు 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తూర్పుపూండ్ల గ్రామానికి చెందిన శిముడు వెంకటేశ్వర్లు(48) అనే వ్యక్తి ఓ తోటలో పురుగుదల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు సైదాపురం ఎస్సై కాంతికుమార్ తెలిపారు. మృతి చెందిన శివుడు వెంకటేశ్వర్లు అదే గ్రామానికి చెందిన జడపల్లి శ్రీనివాసులును పాతగొడవల కారణంగా శనివారం రాత్రి గొంతుపై కత్తితో గాయపరిచిన సంగతి విధితమే. ఈ సంఘటనలో కేసు నమోదు కావడంతో భయపడిన వెంకటేశ్వర్లు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధిత బంధువులు తెలిపారు. వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దీంతో చికిత్స పొందుతూ నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో సోమవారం ఉదయం మృతి చెందడం జరిగిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కాంతికుమార్ తెలిపారు.

## కలిగిరిలో వైభవంగా క్రిష్ణాష్టమి వేడుకలు.

**కలిగిరి, ఆగష్టు26, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలో క్రిష్ణాస్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువులకే గురువు జగద్గురువైన శ్రీక్రిష్ణ పరమాత్మునివేడుకలను మండలంలో కన్నుల పండుగగా జరుపున్నారు. ఈసందర్బంగా మండలంలోని శ్రీవెంకటేశ్వర ఆలయం కొత్తగా ముస్తాబై బక్తులను అలరించింది.
ఇళ్లల్లో ఉన్నా చిన్నారులను ముద్దులొలికే చిన్ని క్రిష్ణులుగా గోపిలకుగా తయారు చేసిన తల్లిదండ్రులు ఆబిడ్డలలో ఆపరమాత్ముని చూసి మురిసి పోయారు. కొన్నిచోట్ల శ్రీకృష్ణను వవిగ్రహాలు పెట్టి వేడుకలు చేసుకున్నారు. చిన్నాపెద్దా తారతమ్యాలు మరచి ఉట్టికొట్టే కార్యక్రమం అహ్లాదంగా జరుపుకున్నారు.

## ఆటో డ్రైవర్లకు క్లాసు పీకిన సిఐ వేమారెడ్డి



**సంగం ఆగష్టు 26 ప్రభాతవార్త :** సంగం సర్కిల్ ఇసస్పెక్టర్ వేమారెడ్డి సోమవారం ఆటోడ్రైవర్లకు విదివిధానాల గురించి అవగా హన కల్పించారు. నిబంధనలకు విరుద్దంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవ్వరైనా అనుమానాస్పదంగా అటోలలో ఎక్కితే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఆటో డ్రైవర్లందరు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. మితిమీరిన వేగం, అధిక లోడుతో వెళితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి ఆటో డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు నిబంధనలకు అనుగుణంగా పద్దతిగా వాహనాలు నడపాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు ఉన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**వరికుంటపాడు, ఆగష్టు26, ప్రభాతవార్తః** శ్రీకృష్ణామి సందర్బంగ మండలంలోని గువ్వాడి, వరికుంటపాడు గ్రామాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయంనుండే శ్రీకృష్ణుడి విగ్రహానికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గువ్వాడిలో పవళింపుసేవ, ఉట్టికోట్టు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగ నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడి, గోపికలు వేషదాంఇలో ముస్తాబై వేడుకలు నిర్వహిం చారు. మద్యాహ్నం. రాత్రికి అన్నదానం కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక వాహనంపై కృష్ణుడ్ని అలంకరించి మేళతాళాలు టపాసుల మోత చిన్నారుల డిజె కోలాటం మద్యఅంగరంగ వైభవంగ గ్రామోత్సవాన్ని నిర్వహిం చారు. హరేరామ హరేకృష్ణ శ్లోకంతో గ్రామంలో సందడిచే శారు. మహిళలు చిన్నారులు అత్యదిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.



## ప్రాణప్రధాత డాక్టర్ భక్తవత్సలరెడ్డికి కృతజ్ఞతలు

**కావలి రూరల్, ఆగష్టు 26 ప్రభాతవార్త :** కావలి మాజీ కౌన్సిలర్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మస్తాన్, ఆయన సతీమణి మగ్బుల్‌జాన్‌లు నెల్లూరు అపోలో వైద్యశాల నందు పనిచేస్తున్న ప్రముఖ గుండె వ్యాధుల నిపుణులు చిర్రా భక్తవత్సలరెడ్డికి అన్నదాత ఇంట్లో పుట్టిన ప్రాణదాత అనే అక్షర సుమాంజలి పత్రాన్ని అందజేసి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ మస్తాన్ మాట్లాడారు. అయిదు సంవత్సరాల క్రితం కావలి పట్టణంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్, ప్రాణప్రదాత డాక్టర్ యన్ ప్రభాకర్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరంలో నా సతీమణి షేక్ మగ్బుల్‌జాన్‌కు గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించగా వాల్స్ అన్ని మూసుకుపోయాయని ఓపెన్‌హార్ట్ సర్జరి తప్ప వేరే మార్గం లేదని వయసు రిత్యా శరీర భాగాలు సహకరించక పోవచ్చునని చేయకపోతే ఇబ్బందులు తప్పవని వైద్యులు సూచించడం జరిగిందని తెలిపారు. దిక్కుతోచని పరిస్థితులలో డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు సూచనలు, సలహాలతో నెల్లూరు అపోలో వైద్యశాలలోని ప్రముఖ గుండెవ్యాధుల నిపుణులు డాక్టర్ చిర్ర భక్తవత్సలరెడ్డిని సంప్రదించడం జరిగిందని, ఆయన వెంటనే స్పందించి ఓపెన్‌హార్ట్ సర్జరికి ఆమె తట్టుకోలేదని విదేశాలనుండి కవాటం వచ్చిందని దానిని అమరిస్తే నూటికి తొంభైశాతం గ్యారెంటిగా బతికే అవకాశం ఉందని చెప్పారన్నారు. నా సతిమణి మక్బుల్‌జాన్‌కు లక్షరూపాయలు విలువచేసే కవాటాన్ని అమర్చడం జరిగిందని తెలిపారు. ఈ కవాటం అమర్చి అయిదు సంవత్సరాలైనా ఆమె ఆరోగ్యం ఎటువంటిఇబ్బందులకు గురికాకుండా ఉందని ఆమె ఆయుష్షు నెలల నుండి సంవత్సరాలకు పెంచిన డాక్టర్ చిర్ర భక్తవత్సలరెడ్డిని ఘనంగా సత్కరించడం జరిగిందని తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడులు రూ. 4150 నగదు స్వాధీనం

**పొదలకూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త :** పొదలకూరు మండలం అమ్మవారిపాలెం గ్రామ సమీపంలోని పేకాట స్థావరంపై సోమవారం పోలీసులు దాడులు నిర్వహించారు. సాయంత్రం 4 గంటల సమయంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు జూదరలు రూ. 4150 నగదును, మూడు బైకులు స్వాధీనం చేసుకున్నారు. విధులో చేరిన తొలిరోజే పేకాట స్థావరంపై దాడి చేయడంతో నూతన ఎస్ఐ హనీఫ్‌ను పొదలకూరు పట్టణ, మండల ప్రజలు అభినందనలు తెలిపారు.



## నూతన భవనంలోకి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయం

**బిట్రగుంట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థాన ఆలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయాన్ని సోమవారం కొండ దిగువ భాగాన బచ్చు వెంకట కృష్ణయ్య అన్నదాన భవనం మొదటి అంతస్తులోకి మార్చడం జరిగింది. నూతన భవనంలోకి కార్యాలయం మార్పు చేసినందుకు



భవనంలో ప్రత్యేక హోమం, పూజా కార్యక్రమాల్ని ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఈపూరు సత్యనారాయణాచార్యులు, అర్చక బృందం పాల్గొన్నారు.

## ఘనంగా కృష్టాష్టమి వేడుకులు

**వెంకటాచలం ఆగష్టు 26 ప్రభాతవార్త :** వెంకటాచలంలోని రాధే, రాధే కృష్ణ మందిరంలో అలయ కమిటి ఆద్వర్యంలో శ్రీ కృష్టాష్టమి వేడుకులు అత్యంత వైభవంగా నిర్వహిఒచారు. రాధా కృష్ణుల విగ్రహలకు అబిషేకాలు, పూజలు నిర్వహించారు. కృష్టదుకి వెన్నె పాలు పేరుగు, అటుకులు, పండ్లు నైవేద్యం సమర్పించి పూలతో స్వామి సుందరంగా అలకరించారు. చిన్నార్లు శ్రీకృష్ణ వేషదా



రణలో కోలాట నృత్యాలు ప్రేక్షకులను అలరింపజేశారు. సాయంత్ర చిన్న, పెద్ద తేడా లేకుండా ఊటికోట్టేందుకు పోటి పడ్డారు. అదిక సంఖ్యలో భక్తులు శ్రీకృష్టాష్ణని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రములో అలయ కమిటి సభ్యులు మనోజ్ కుమార్ గుప్తా, చల్లా రమణయ్య, మందిపాటి రమేష్‌బాబు, పుత్తూరు వెంకటరత్నం, వర్దగల్లు, హరిబాబు, గజ్జల శంకరమ్మ, తదితరులు పాల్గోన్నారు.

## పొదలకూరు నూతన ఎస్ఐగా హనీఫ్



**పొదలకూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త :** పొదలకూరు నూతన ఎస్ఐగా హనీఫ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న రామకృష్ణ వీఆర్‌కు వెళ్లడంతో ఆయన స్థానంలో హనీఫ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. మండలంలో ఎక్కడైన గంజాయి, పేకాట, కోడిపందాలు నిర్వహిస్తుంటే సమాచారం అందించాలని కోరారు. 100కు కానీ 9440700007 కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మదన్ కుమార్, ఇస్మాయిల్, హోమ్‌గార్డులు షరీఫ్, రమేష్, రామకోటయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి బాలికకు వైద్య సహాయం

**అనంతసాగరం, ఆగన్ట్ 26ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల ఎస్సీ కాలనీకి చెందిన రాచూరి వెంకటయ్య-కృష్ణమ్మ రెండవ కుమార్తె శ్రీవిద్య సోమశిల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. ఆటపాటలు, చదువులో చలాకీగా ఉండే ఆబాలిక ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఆపేదింటి బిడ్డ ఖరీదైన వ్యాధితో బాధపడుతుంది. వైద్యానికి లక్షల్లో ఖర్చవుతుందని వైద్యులు సూచించారు. పరిక్షలు చేసి ఆ బిడ్డకు బ్రెయిన్ ట్యూమర్ వ్యాధిగా నిర్ధారణ చేసి ఈ వ్యాధిని



నయం చేయడానికి లక్షల్లో ఖర్చు అవుతుందన్నారు. వేరే గత్యంతరం లేక చెన్నైలోని ఆసుపత్రిలో చేర్పించారు. తమది పేద కుటుంబమని దాతలు సహకరించి బిడ్డను కాపాడాలని పత్రికాముఖంగా తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా వేడుకున్నారు. సహాయం చేసే వారు లేక ఇంటికి తీసుకువచ్చారు. ఈవిషయం తెలుసుకున్న ఆగ్నేష్ మల్టీపర్పస్ డెవలప్‌మెంట్ సొసైటీ వారు వెంటనే స్పందించి ఆ బిడ్డను నెల్లూరు ఆసుపత్రిలో చేర్పించారు. డాక్టర్‌తో మాట్లాడి శ్రీవిద్యకు కావాల్సిన ఆర్థికసహాని ఆగ్నేష్ మల్టీపర్పస్ డెవలప్‌మెంట్ సొసైటీ ద్వారా అందిస్తామని సంస్థ అధ్యక్షుడు కానగల వెంకటరమణయ్య తెలిపారు. వారు వెంటనే బిడ్డకు బ్రెయిన్ ట్యూమర్ వ్యాధికి చికిత్స ప్రారంభించారు. ప్రస్తుతం బిడ్డ ఆరోగ్యం బాగానే ఉంది. ఆర్థికసహాయం చేసిన ఆగ్నేష్ సంస్థకు శ్రీవిద్య తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం

**బిట్రగుంట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని తలమంచి రైల్వే స్టేషన్ దిగువ భాగాన దక్షిణం వైపు సోమవారం గుర్తు తెలియని మృతదేహాన్ని రైలు పట్టాల వద్ద కనుగొనడం జరిగిందని జిఆర్‌పి హెచ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు తెలిపారు. మృతుడి వయస్సు 35 నుండి 40 సంవత్సరాల మధ్య వుంటుందని, ఎరుపు, బ్లూ రంగు కలిగిన ఆఫ్ షర్ట్, లోపల ఫుల్ బనీన్, నలుపు రంగు కల్గిన ఫ్యాంట్ ధరించి వున్నాడని తెలిపారు. మృతదేహం ఆనవాళ్ళను బట్టి చనిపోయి రెండు రోజులైనట్లు తెలుస్తుందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విశ్వమాత పద్మశ్రీ మథర్‌థెరిస్సా 114వ జయంతి

**కావలి రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** కావలి డివిజన్ పియంపి అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్ ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో కావలి బాపూజీనగర్‌లోని ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతి గృహం సముదాయంలో సోమవారం విద్యార్థునుల మధ్య విశ్వమాత పద్మశ్రీ మథర్ థెరిస్సా 114వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ ఖాదర్‌బాషా మాట్లాడారు. మథర్ థెరిస్సా అల్జెనియా దేశంలో జన్మించిన క్యాతలిక్ సన్యాసి అని భారతదేశానికి సందర్శకురాలుగా వచ్చి ఇక్కడి స్థితిగతులను తెలుసుకుని భారతదేశ పౌరసత్వం పొందిందన్నారు. 1950వ సంవత్సరంలో మిషనరీస్ ఆఫ్ చారిటీని భారతదేశంలోని కలకత్తా నందు స్థాపించి భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా వ్యాపించేలా మార్గదర్శకత్వం వహించి నిరుపేదలకు, వ్యాధిగ్రస్తులకు, అనాధలకు, కుష్ఠు, క్షయ వ్యాధిగ్రస్తులకు మథర్ థెరిస్సా చెరగని చిరునవ్వుతో పరిచర్యలు సేవాభావంతో చేయడం జరిగిందన్నారు. 1962లో పద్మశ్రీ, 1972లో నెహ్రూ అవార్డు, 1979లో నోబెల్ బహుమతి, 1980లో భారతరత్న అవార్డులు సాధించారన్నారు. 1997 సంవత్సరం సెప్టెంబరు 5వ తేది మృతి చెందారన్నారు. ఆమె మరణించిన నాటికి 123 దేశాలలో 610 సంఘాలు కలిగి హెచ్ఐవి, ఎయిడ్స్, కుష్ఠి, క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలు, ఆహార కేంద్రాలు, అనాధ శరణాలయాలు, పాఠశాలలు స్థాపించి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ యం.వి.ప్రసాదరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అజిత్‌బాబు, వసతి గృహ సంక్షేమాధికారులు విజయలక్ష్మి, నాగేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాపునాడు సేవా సమితి కందుకూరు పట్టణ అధ్యక్షులుగా దారం రాఘవేంద్ర

**కందుకూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవా సమితి కందుకూరు పట్టణ అధ్యక్షులుగా దారం రాఘవేంద్రను నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవా సమితి జాతీయ అధ్యక్షులు మల్లెల శివనాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నియామక పత్రాన్ని ఆయన దారం రాఘవేంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు పట్టణ, ప్రకాశం జిల్లాలోని కాపు కులస్తులకు సహాయ సహకారాలు అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. కాపు కులస్తులను ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు నాడు సేవా సమితి కందుకూరు పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన దారం రాఘవేంద్రకు బండారు నరసింహారావు, శెట్టికొండయ్య, గోకరాజు హరికృష్ణ, ఏకాంబరం విశ్వనాథ్, గోకరాజు కొండయ్య, దారం మహేష్ శుభాకాంక్షలు తెలిపారు.



## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**కోవూరు , ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోవూరులోని వీరాంజనేయస్వామి దేవస్థానంలో వెలసి ఉన్న శ్రీ కృష్ణ పరమాత్మునికి సోమవారం కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రాతఃకాలమునే అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిఒచారు. అనంతరం భక్త బృందం



ఆధ్వర్యంలో హరినామ సంకీర్తనలు సాంప్రదాయబద్ధంగా చేపట్టారు. అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



**కోవూరు , ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోవూరు సర్కిల్ పరిధిలోని కోవూరు ఇందుకూరుపేట మండలాల్లోని అన్ని పంచాయతీల్లో వినాయకచవితి సందర్భంగా ఆయా గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా ఒక కమిటీగా ఏర్పాటై ఎప్పుడు విగ్రహం ఏర్పాటు చేస్తారు.. ఏ ప్రాంతంలో ఏర్పాటు చేస్తారు..ఎప్పుడు నిమజ్జనం చేస్తారు అనే వివరాలతో ఒక అర్జీని సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలన్నారు. అదేవిధంగా మైక్‌లు ఏర్పాటు చేసుకునేవారు తప్పనిసరిగా రూరల్ డీఎస్పీ నుంచి అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. విగ్రహాలను ఏర్పాటు చేసుకునే ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం జరగకుండా పటిష్టమైన వేదికను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిర్వాహకులు విగ్రహాలు ఏర్పాటు చేసే సమయంలో రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేయడం వంటివి లేకుండా ఎవరికి ఇబ్బందులు లేకుండా ఒక నిర్ణీత స్థానంలో ఈ విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.. అదేవిధంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో తప్పనిసరిగా మండపం వద్ద కమిటీ సభ్యులు కాపలా ఉండాలన్నారు.. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా శాంతి యుతంగా ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా నిర్వాహకులు ఏ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా గణనాథుని నిమగ్నం చేసే సమయంలో చేపట్టే ఊరేగింపు దారిని తప్పనిసరిగా వినతిపత్రంలో నమోదు చేయాలన్నారు. నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఈ కార్యక్రమాలను చేసుకోవాలన్నారు అనుమతులు లేకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ఎవరైనా ప్రవర్తిస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ఉన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి

**కోవూరు , ఆగస్టు 26 ప్రభాతవార్త :** పాడి పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని కోవూరు పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కబుష్ణమౌర్య తెలిపారు. కోవూరు మండలంలోని మోడేగుంట, లేగుంటపాడు, కోవూరు, తదితర ప్రాంతాల్లో సోమవారం పాడి పశువులకు టీకాలు వసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి సోకిన



పశువులను గుర్తించి సకాలంలో టీకాలు వేసేలా పాడి రైతులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఈ వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కోవూరు, విడవలూరు మండలాలకు సంబంధించిన పాడి రైతులు తప్పనిసరిగా ఈ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 18 వరకు కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు సహాయకులు, గోపాలమిత్రులు, రైతులు ఉన్నారు.

## కైలాస భూమిలో అభివృద్ధి పనులు

**కోవూరు , ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోవూరులోని కైలాసభూమిలో ఈ నెల 28వ తేది బుధవారం సత్యహరిశ్చంద్రుని విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి కోవూరు సీఐ ముఖ్య అతిథిగా రావాలని కైలాస భూమి నిర్వాహకులు



గాదిరాజు అశోక్‌కుమార్, దేవిరెడ్డి సురేష్‌రెడ్డి, పిచ్చిక మధుసూదన్‌రావులు .. కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డిని సోమవారం కలిసి ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా కైలాస భూమి గతంలో ఏలా ఉంది.. ప్రస్తుతం అభివృద్ధి చేసిన తర్వాత ఏ విధంగా ఉంది అనే విషయాలను కోవూరు సీఐకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రంగనాథ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## రాపూరులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**రాపూరు, ఆగష్టు26ప్రభాతవార్త :** శ్రీ కృష్ణామి పర్వదినాన్ని పురస్కరించుకోని సోమవారం విష్ణు ఆలయాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దెల మడుగోలోని శ్రీ రాధా సమేత గోపాలకృష్ణ స్వామి వారి ఆలయంలో ఉదయం అభిషేకం, పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి కళ్యాణం వేదపండితులవేద మంత్రోచ్ఛరణల మద్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు



ఈ కార్యక్రమాలలో పాల్గోని స్వామివారిని దర్శించుకోని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ఛైర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి పర్యవేక్షించారు.

## రాపూరులో లేఅవుట్‌లకు అనుమతులు లేవంటూ నూడా బోర్డులు

**రాపూరు, ఆగష్టు26ప్రభాతవార్త :** మండలంలో ఇటీవల ఏర్పాటు చేసిన లే అవుట్‌కు నూడా(నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్), అనుమతులు లేవంటూ అధికారులు అ లేఅవుట్‌లలో బోర్డులు ఏర్పాటు చేశారు. రాపూరు..పెంచలకోన రోడ్డులో వున్న టోల్‌గేట్ వద్ద ఇటీవల ఏర్పాటు చేసిన లే అవుట్‌కు నూడా అనుమతులు లేవంటూ రాపూరు 3వ సచివాలయం సిబ్బందిబోర్డులు ఏర్పాటు చేశారు. సర్వే నెం.137,138.145.150 లో శ్రీ పారిజాత ఫర్మ్స్ స్థలాల్లో నూడా అనుమతులులేకుండా అక్రమంగా లే అవుట్‌లు వేసి ఫ్లాట్లు విక్రయిస్తున్నారని వీటిలో ఎవరైనా ఫ్లాట్లు కోనుగోలు చేస్తే అదిచట్టవిరుద్ధమని, రిజిస్ట్రేషన్‌లు, భవన నిర్మాణ అనుమతులు తమ అనుమతి పోందే వరకు చేయకూడదని ఆ హెచ్చరికబోర్డులో నూడా అధికారులు పేర్కొన్నారు. జిల్లా పంచాయితీ అధికారి, నుడా వైస్ ఛైర్మన్ ఆదేశాల మేరకు బోర్డు ఏర్పాటుచేసినట్లు సచివాలయం కార్యదర్శి అశోక్ తెలిపారు. రాపూరులో ఇటీవల వేసిన లే అవుట్‌లకు అనుమతులు లేవని హెచ్చరిక బోర్డులు పెట్టిన అధికారులు మండలంలో పదుల సంఖ్యలో వున్న లే అవుట్‌లలో బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఈ లే అవుట్‌లకు
అనుమతులు వున్నాయా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## చేజర్లలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**చేజర్ల ఆగష్టు 26 ప్రభాతవార్త :** చేజర్లలలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను బాలకృష్ణుడు, గోపికల వేషవేసి సందడి చేశారు. చిన్ని కృష్ణుడి సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతు శ్రీకృష్ణుడు లోకానికి గురువని గీతనే బోధించి లోకంలో ప్రతి ఒక్కరికి దారి



చూపారని అన్నారు. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లవాడుగా తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్ధాన్ని వివరించాడని పేర్కున్నారు. కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించినా అంతా లోక కళ్యాణం కోసమేనని తెలిపారు. అందుకు కన్నయ్యను అందరు బాగా ఇష్టపడతారని పేర్కున్నారు. చేజర్ల, తూర్పుకంభంపాడులో చిన్నారులు శ్రీకృష్ణుడి వేషదారణాలు పలువుర్ని అలరించాయి.

## వాడవాడల శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు





**కలువాయి ఆగస్టు 26 ప్రభాతవార్త :** శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని పలు గ్రామాలలో వాడవాడలా వేడుకలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తోపుగుంటలోని శ్రీకృష్ణ మందిరం నందు అదే విధంగా కుల్లూరులోని యాదవపాళెం నందు పర్లకొండలోని శ్రీకృష్ణ మందిరాలలో కలువాయిలోని కండేవారి వీధి, నందు స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, అష్టోత్తర సహస్రనామపూజా కార్యక్రమాలను నిర్వహి ంచారు. మధ్యహ్నం అన్న ప్రసాద వితరణ నిర్వహించి సాయింత్రం భజన కార్యక్రమాలను వేడుకగా చేశారు. భక్తులకు ప్రసాద వితరణ లు ప్రత్యేకించి స్వామి వారికి సమర్పించిన వెన్న నైవేద్యాన్ని భక్తులకు పంపిణి చేశారు. ధర్మసంస్దాపనార్దం శ్రీమహావిష్ణువు దశావతారాలలో 8 వ అవతారం శ్రీకష్ణుడు అని మానవాళికి జీవన మార్గాన్ని ఉపదేశించిన ఆదేవికి శుతుని స్మరించుకుంటు స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో శ్రేష్టమని కలువాయి పురోహితులు ఇనపకుతిక రాజగోపాలశర్మ తెలిపారు.

## సోము శ్రీనివాసులరెడ్డికి మథర్ థెరిస్సా నేషనల్ అవార్డు ప్రదానం



**కావలి రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** వివిధ రంగాల్లో విశేష సేవలందించి అందరి మన్ననలు పొందిన కావలి పట్టణానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ సోము శ్రీనివాసులురెడ్డికి సోమవారం విజయవాడలోని డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు కళాక్షేత్రంలో మథర్ థెరిస్సా జయంతి సందర్భంగా మథర్ థెరిస్సా నేషనల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సోము శ్రీనివాసులరెడ్డి మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ నేను చేసిన, చేస్తున్న సేవలను గుర్తించి ఎంతో విశిష్టమైన మథర్ థెరిస్సా నేషనల్ అవార్డును అందజేయడం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ పురస్కారం వల్ల నాకు సేవా కార్యక్రమాలపై బాధ్యతలు పెంచడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**గుడ్లూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త :** మండలంలోని గుడ్లూరుతో పాటు పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండలంలోని పాజర్ల చెమిడితో పాటు ఏలూరుపాడు, మోచర్ల, రాజుపాలెం గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగాయి. మొదటగా గ్రామాల్లో కృష్ణ బొమ్మని పూలమాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కృష్ణుడి విగ్రహాన్ని ట్రాక్టర్ మీద గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎక్కువ ప్రాధాన్యత ఉన్న యాదవ సామాజిక వర్గం, ఇతరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ప్రేమ తత్వాన్ని అందించిన త్యాగశీలి మదర్ థెరిస్సా



**కందుకూరు, ఆగష్టు 26, ప్రభాతవార్త :** కందుకూరు ఫైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు రహీం మాట్లాడుతూ భారతరత్న మదర్ థెరిస్సా ప్రపంచ కారుణ్యమూర్తి అని, పేద ప్రజలకు ప్రేమ తత్వాన్ని అందించిన త్యాగశీలి అన్నారు. ప్రార్ధించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని చాటిచెప్పిన గొప్ప మహిళామణి ఆమె సేవలను కొనియాడారు. అదే విధంగా 18సంవత్సరాల వయసులోనే ఇల్లు వదిలి సిస్టర్స్ ఆఫ్ చారిటీ అనే ప్రచారకుల సంఘంలో చేరి అనేక సేవలను అందించారని తెలిపారు. అటువంటి కారుణ్యమూర్తి ప్రపంచంలోనే అరుదు అని రహీం తెలిపారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నయీమ్ భాష, కరిముల్లా, బషీర్, రసూల్, డాక్టర్ రాయ్, మస్తాన్ పాల్గొన్నారు.

## వైభవంగ శ్రీనాగారపమ్మ జల్ది కొలుపులు



**వరికుంటపాడు, ఆగస్ట్26, ప్రభాతవార్త :** మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో బోరిగొర్ల వంశస్తుల ఆద్వర్యంలో నాగారపమ్మ జల్దిఒలువు వైభవంగ నిర్వహించారు. ఆదివారం ప్రారంభమైప ఈ కొలుపులు ఆవంశస్తులందరు పుట్టవద్దకు వెళ్ళి వక్కపొద్దులతో పుట్టబంగారాన్ని ఇంటికితీసుకువచ్చి ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే బొల్లి ఆవులను వీరతాడులను జల్దివద్దకు తీసుకెళ్ళి వివిద ద్రవ్యాలతో సుద్దిచేసి కొమ్ము వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం మద్యాహ్నం సహపంక్తి భోజనం ఏర్పాటుచేశారు. ఈకొలుపులకోసం ఇతర ప్రదేశాలనుండి బంధు వార్గలు గ్రామానికి రావడంతో సందడి వాతావరణం నెలకొంది

## భక్తిశ్రద్దలతో కృష్ణాష్టమి వేడుకలు



**ఉలవపాడు, ఆగష్టు 26, ప్రభాతవార్త** మండలంలోని శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు కన్నుల పండువగా సోమవారం నిర్వహించారు. మండల కేంద్రమైన ఉలవపాడులోని కృష్ణుడి ఆలయంలో ప్రత్యేక పూజలను చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలోనూ కృష్ణానగర్‌లోనూ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. స్వామివారికి వేద పండితులు మంత్రోచ్చరణల స్వామి వారికి పూజ చేయించారు. వేరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసంతో పాటు కృష్ణాష్టమి రావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారికి అభిషేకాలను, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. కరేడు శ్రీకృష్ణ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా మామిడి తోరణాలతో పూలతో సుందరంగా అలంకరించారు. ఆలయాల్లో చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణలలో నృత్యాలు చేసి అలంకరించారు. సాయంత్రం ప్రధాన వీధుల్లో ఉత్సాహంగా ఉట్టిని కొట్టారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఉలవపాడు బీసీ కాలనీలో కృష్ణుడి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు.

## పున్నూరులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**ఇందుకూరుపేట, ఆగష్టు 26, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని పున్నూరు గ్రామంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని కృష్ణుని ఆలయంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ పొన్నెబోయిన చెంచులబాబు యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.చెంచు కిషోర్ యాదవ్, మాజీ సర్పంచ్ పి.లక్ష్మీ, జిల్లా యాదవ సంఘం నాయకుడు ఉడత నరసింహయాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోకూరులో సోలరైజేషన్ పవర్‌ప్లాంటుకు సన్నాహాలు



**వలేటివారిపాలెం ఆగస్టు 26, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండలంలో సోలరైజేషన్ పవర్‌ప్లాంటుకు విద్యుత్ అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. మండలంలో పోకూరు ,వలేటివారిపాలెం, నలదలపూరు, చుండి గ్రామాల్లో విద్యుత్‌సబ్‌స్టేషన్స్ ఉన్నాయి. వీటి ద్వారా మండలంలోని 36నివాసప్రాంతాలకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కొరత సరఫరాలో అంతరాయం నిర్మూలి ంచెందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచించింది. సోలరైజేషన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన పవర్‌ప్లాంటులను ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. తద్వారా విద్యుత్‌ను ఆశించినమేర ఉత్పతి చేయవచ్చని బావించింది .రైతులుకు ఎంతో మేలు చేకూరుతుందని ప్రభుత్వానికి విద్యుత్ కొరత అనే ముప్పు తొలగిపో తుందని ఆశించింది. ఈ మేరకు సోలరైజేషన్ కంపెనీ నిర్వహకులుతో ఒప్పందం చేసుకుంది. అమలుకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు విద్యుత్ అదికారులకు ఆదేశాలు జారీచేసింది. ఇందులో బాగంగా వలేటివారిపాలెం ఏఈ టి మదుబాబు సోలరైజేషన్ ప్లాంటుకు అవసరమైన విదివిధానాలను రైతులుతో చర్చిస్తున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి సైతం వివరించారు. ఇటీవల వలేటివారి పాలెంలో జరిగిన మండలపరిషత్ సర్వసభ్యసమావేశంలో వివరిం చారు. సోలరైజేషన్ ప్లాంటు ఏర్పాటుకు సుమారు 4 ఎకరాలు పొలం అవసరముంది. ప్రభుత్వ పొలం అందుబాటులో లేకుంటే ఎకరాకి ఏడాదికి రూ.30వేలు చొప్పున కౌలుకు తీసుకోనున్నట్లు ఏఈ తెలిపారు.

**పోకూరులో పొలం పరిశీలన:** పోకూరులో 4మెగా వాట్‌ల సోలరైజేషన్ ప్లాంటు ఏర్పాటుకు16ఎకరాలు అవసరమని ఏఈ మధుబాబు అన్నారు. ఇందుకు పోకూరులో సబ్‌స్టేషన్‌కి అందుబాటులో ఉన్న తమ పొలాలను లీజుకు ఇవ్వడానికి పలువురు రైతులు ముందుకు వచ్చారు. సదరు పొలాలను ఏఈ మదుబాబు సోమవారం పరిశీలించారు. పొలాలు అనువుగా ఉన్నాయని ఏఈ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలిపారు. ఎకరానికి ఏడాదికి రూ30వేలు కౌలు రూపేణా ఇవ్వనున్నట్లు తెలిపారు. నిబందనల మేర కౌలు రేటు పెంచుతారని చెప్పారు. అదే విధంగా చుండి, వలేటివారిపాలెం, నలదలపూరు సబ్‌స్టేషన్‌లోని రైతులు సైతం సహకరించాలని ఏఈకోరారు. ఈ విద్యుత్‌సిబ్బంది రమేష్, ప్రతాప్‌తోపాటుపలువురు రైతులు

## వడ్డెపాలెంలో శ్రీఅంకమ్మతల్లి ఆలయ ఉత్సవం



**వలేటివారిపాలెం ఆగస్టు 26, ప్రభాతవార్త** వలేటివారిపాలెం నందలి వడ్డెపాలెంలో గత మూడు రోజులుగా శ్రీ అంకమ్మతల్లి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కాలనీలో గల ఇర్ల వంశీస్తులతోపాటు పలువురు చల్లా వంశీయులు సుమారు రూ.20లక్షలుకి పైగా నిధులు వెచ్చించి శ్రీ అంకమ్మతల్లి ఆలయంను ఏర్పాటుచేశారు. గత ఏడాది ఆలయంలో అంకమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అప్పటినుంచి అమ్మవారికి దూపదీపనైవేద్యాలుతో పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఏడాది కాలం పూర్తవడంతో ప్రదమవార్షికోత్స వ కార్యక్రమాన్ని గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. శ్రీఅంకమ్మతల్లికి కాలనీ వాసులు పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో బాగంగా తెలంగాణాలోని వివిధ ప్రాంతాలలో గల వారి బందుమిత్రులు వలేటివారిపాలెం వచ్చారు. దీంతో కాలనీ భక్తజనంతో సందడిగా మారింది. సోమవారం వందలాదిమంది భక్తులు అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు ఇర్ల మాల్యాద్రి, ఇర్ల రాంబాబు, ఇర్ల నరసింహం, చల్లా వెంకటరావు, చల్లా శ్రీను తదితరులు ఆధ్వర్యంలో అనేక మంది పాల్గొన్నారు.

## నా పంటను కాపాడండి

### బాధితురాలు విజయమ్మ ఆవేదన



**ఇందుకూరుపేట, ఆగష్టు 26, ప్రభాతవార్త** మండలంలోని కొత్తూరులో నివాసం ఉంటున్న ఈదురు విజయమ్మకు చెందిన ఎకరా 40 సెంట్లు భూమిలో వరి పంట పూర్తిగా నాశనమైందని సోమవారం ఆవేదన వ్యక్తం చేసింది. గ్రామంలోని మురికి నీరంతా తన పొలంలోకి ప్రవేశించడంతో చేతికి వచ్చిన పంట మొలకెత్తిందని ఆమె తెలి పింది. నష్టపోయిన పంటను బీజే పీ జిల్లా కార్యవర్గ సభ్యులు కైలాసం శ్రీనివాసులురెడ్డి పరిశీలించి తక్షణమే శాసనసభ్యురాలు ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకుపోయి శాశ్వత పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు స్పందించి మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. కేతిరెడ్డి అవినాష్‌రెడ్డి, నెల్లూరు శ్రీనివాసులు, వెంకటరావు, మురళి, ప్రసాద్ పాల్గొన్నారు.

## వైభవంగా అభయాంజనేయస్వామి నూతన విగ్రహాప్రతిష్ట



**సంగం ఆగష్టు 26 ప్రభాతవార్త** సంగం మండలం దువ్వూరు గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి నూతన విగ్రహాప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. స్థానిక శివాలయం వద్ద నుండి విగ్రహాలు, కలిశసీటితో భక్తులు ఉరేగింపు నిర్వహించారు. అనంతరం విగ్రహాలను ఆలయంలోకి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు తీర్దప్రసాదాలు స్వీకరించారు.



## కావలి ఎమ్మెల్యేని కలిసి బొకె అందజేసిన ఎస్ఐ కిషోర్‌బాబు



**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని అల్లూరు నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కె.కిషోర్‌బాబు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేశారు. అల్లూరు మండలంలో శాంతిభద్రతల రక్షణకు కృషి చేసి ప్రజల ప్రశంసలు అందుకోవాలని ఎమ్మెల్యే దగుమాటి కోరారు.

## కాలిన గాయాలతో బాధపడుతున్న వ్యక్తికి బెస్ట్ వాకర్స్ ఆర్థిక చేయూత



**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త** కావలి పట్టణ వైకుంఠపురంలో కాలిన గాయాలతో బాధపడుతున్న ద్రోణ అబ్బాయికి కావలి బెస్ట్ వాకర్స్ అసోసియేషన్ వైద్య ఖర్చుల నిమిత్తం 6 వేల 500 రూపాయలు నగదు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, విశ్రాంత ఎస్ఐ టి.వి.శేషయ్య, సభ్యులు సుంకు కృష్ణ, క్లాత్ శ్రీను, భాస్కర్‌నాయుడు, గోపాల్, కోటి, బత్తిన శ్రీనివాసులు, రమేష్, జోగి కృష్ణకుమార్, బుజ్జి, హరిబాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**సైదాపురం, ఆగష్టు 26, ప్రభాతవార్త** సైదాపురం మండలంలోని కొన్ని గ్రామాల్లో ఉన్న మందిరాల్లో శ్రీకృష్ణష్టమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చాగణంరాజుపాలెం గ్రామంలో గుంటమడుగు కిషోర్‌రాజు, సుజాత ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు శ్రీకృష్ణ స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, విద్యాసామాగ్రిని అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు రాజేష్, స్రవంతి, శివరామరాజు, పరుసురామరాజు, వర్మరాజు, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆక్రమణలు నిజం కాదని రుజువు చేస్తే బహిరంగ క్షమాపణకు సిద్దం !!

### 123 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ఘనులు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అనుచరులు !

### ప్రతాప్‌రెడ్డిపై రెచ్చిపోయిన టిడిపి నేతలు



**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త** కావలిలో 123 ఎకరాల ప్రభుత్వ భూమిని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్య అనుచరులు ఆక్రమించి లేఅవుట్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం యథేచ్ఛగా సాగించారని టిడిపి నేతలు తెలిపారు. సోమవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోంబాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, దావులూరు దేవకుమార్, దేవరకొండ శ్రీనులు మాట్లాడారు. వైసిపి నేత, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్య అనుచరులు 123 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణ చేసింది నిజం కాదని నిరూపిస్తే బహిరంగ క్షమాపణకు సిద్దంగా వున్నామని వారు తెలిపారు. జాతీయ జెండాను పరిశీలించేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కనీసం జాతీయ జెండాకు సెల్యూట్ చేయకపోవడం దారుణమన్నారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఫైలాన్ కూల్చిన చోటే ఫైలాన్ నిర్మించాలి కదా, జాతీయ జెండా ఎందుకని అవమానపర్చిన మాజీ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన ఇంటి ముందు రోడ్డు కూడా వేసుకోలేకపోయిన ప్రతాప్‌రెడ్డి ఇప్పుడు మాత్రం అన్ని పనులు వెంటనే పూర్తి చేయాలని చెప్పడం సిగ్గుచేటని వారు రెచ్చిపోయారు. ఎమ్మెల్యే దగుమాటికి సంబంధించిన క్వారీలు సీజ్ చేసి 143 కోట్ల జరిమానా విధిస్తే వైసిపి పాలనలోనే కోర్టు కొట్టివేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతాప్‌రెడ్డి ఎమ్మెల్యేగా వున్న తరుణంలో కోర్టు కొట్టివేసిన విషయం గుర్తుంచుకుంటే మంచిదన్నారు. అమృత పథకం ఫైలాన్ విధ్వంసం చేసిన కేసును తిరిగి ఓపెన్ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే దోషుల్ని పట్టుకొని జైలుకు పంపడం జరుగుతుందని వారు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. స్వేచ్ఛగా వార్తలు రాస్తున్న విలేకర్లపై దాడులు చేసిన సంస్కృతి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికే దక్కిందన్నారు. విలేకర్లను బెదిరిస్తే ఊరుకోమన్నారు. విలేకర్లకు అండగా వుంటామన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. హామీల అమలుకు తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేస్తున్న ఘనత దగుమాటిదన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అనుచరవర్గం అకృత్యాలతో 30 వేల 948 ఓట్ల మెజార్టీని కావ్య కృష్ణారెడ్డి సాధించడం జరిగిందన్నారు. ప్రతాప్‌రెడ్డి అనుచరవర్గం దాడులను, దోపిడీలను ఇప్పటికైనా ఆయన తెలుసుకోవాలని హితవు పలికారు. తుమ్మలపెంట రోడ్డుకు సెప్టెంబరు 1వ తేదిన శంఖుస్థాపన జరుగుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో టెండరు వేసిన కాంట్రాక్టర్ ఇప్పుడు పనులు మొదలుపెడుతున్నారన్నారు. వైసిపి పాలనలో పనులు చేసేందుకు భయపడిన కాంట్రాక్టర్ నేడు పనులు చేసేందుకు ముందుకు రావడం దగుమాటి పాలనకు ఇదే నిదర్శనమన్నారు. ప్రతాప్‌రెడ్డి వైసిపి ఇన్‌చార్జ్‌గా తొలగిస్తారన్న ఆందోళనతో హడావుడిగా కావలికి రావడం మీడియా సమావేశం పెట్టడం, ఉరుకులు, పరుగులు తీస్తూ బెంగుళూరు నుండి రావడం జరుగుతుందని ఎద్దేవ చేశారు. మాజీ ఎమ్మెల్యే వాడుతున్న భాషను ప్రజలు హర్షించడం లేదన్నారు. కావలిని గంజాయి హబ్‌గా మార్చిన ఘనత ప్రతాప్‌రెడ్డిదేనన్నారు. నకిలీ మద్యంతో ప్రాణాలు బలిగొన్న వ్యక్తి ప్రతాప్‌రెడ్డి అని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని జగన్మోహన్‌రెడ్డి దోచేస్తే కావలిని ప్రతాప్‌రెడ్డి దోచుకున్నారన్నారు. మీలాగా మేము కూడా ప్రవర్తించి వుండి వుంటే మీరు, మీ అనుచరులు తిరగగలిగే వారా అని వారు ప్రశ్నించారు. అధికారులు ఇంకా మీ మత్తులోనే వున్నారన్నారు. వారు ఇక్కడి నుంచి వెళ్లిపోతే మీ అక్రమాలు ఇంకా బయటకు వస్తాయని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తన ఇంటి ముందు ఆక్రమించిన స్థలం ప్రభుత్వానికి ఇస్తే ఆ స్థలంలో అంబేద్కర్ విగ్రహంతో పాటు మహనీయుల చిత్రపటాలు, ప్రతాప్‌రెడ్డి తల్లిదండ్రుల ఫోటోలు పెట్టడం జరుగుతుందని తెలిపారు. అమృత పథకం ఫైలాన్‌ను తిరిగి ఒక మంచి ప్రదేశంలో నిర్మించబోతున్నామని తెలిపారు. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారమే లేఅవుట్లు వేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆయన స్థలం మాత్రమే కొని వున్నారని దానికి మధ్యవర్తిత్వం చేసిన ప్రతాప్‌రెడ్డికి కమిషన్ ఇవ్వడం జరిగిందని టిడిపి నేతలు తెలిపారు. అయితే మా ఎమ్మెల్యే దగుమాటి ఇప్పుడు ఎలాంటి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం లేదన్నారు. దామవరం ఎయిర్‌పోర్టు, రామాయపట్నంపోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, పరిశ్రమలతో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో కావలి కనకపట్నం కాబోతుందని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియాబేగం, డాక్టర్ ఏగూరి చంద్రశేఖర్, ఆలా శ్రీను, తోట వెంకటేశ్వర్లు, కావేటి చినకోటయ్య, ఖాదర్‌బాషా, రహీం, కుదవ సంఘం అధ్యక్షుడు కోట రమేష్, ఇగుటూరి మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.